### ఎనికపాడులో 180 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**సంతనూతలపాడు, జనవరి 8, (ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎనికపాడు గ్రామంలో గురువారం నాడు ప్రభుత్వ రాజముద్రలతో 180 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఎనికపాడు సర్పంచ్ తలారి వెంకటరావు తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ వీఆర్వో కే.సంజీవరావు పర్యవేక్షించారు. గ్రామానికి ప్రభుత్వం కొత్తగా రాజముద్రలతో 425 నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను మంజూరు చేయగా మొదటి రోజున గురువారం నాడు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 180 మంది రైతులకు ఈ సందర్భంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు నూతనంగా అందించిన పట్టా దారు పాస్ పుస్తకాలను సద్వినియోగపరుచుకోవాలని తహసీల్దార్ నారాయణ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తమ ప్రసంగాల్లో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి కే.ఈశ్వర్‌రెడ్డి, గ్రామ సర్వేయర్ ఎన్ సాయి, కుమారి, గ్రామ నాయకులు పుట్టా సాంబశివరావు, తలారి కోటయ్య, కోతి కోటేశ్వరరావు, నల్లూరి గోపి, ఎం.ప్రసాద్, నల్లూరి రామారావు, విక్రమ్ కోటయ్య, బొల్లినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త

## కందుకూరిలను సత్కరించిన జనసేన నేత ధనుష్





**సంతనూతలపాడు, జనవరి 8, (ప్రభాతవార్త**
రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్‌కుమార్, సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీసమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబులనుగురువారం నాడు సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్,జనసేన పార్టీ నాయకులు కొణిజేటి ధనుష్,జనసేన పార్టీ యువనేత పల్లపోతు సాయి చరణ్ తదితరులు సంక్రాంతిని పురష్కరించుకుని ముందస్తుగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీమకుర్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు తాతినేని రాము, జనసేన పార్టీ నాయకులు కొండపి బ్రహ్మం, భీమవరపు సుధీర్, షేక్ యాసిన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ వర్ధంతిలో భాగంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం



**సంతనూతలపాడు, జనవరి 8, (ప్రభాతవార్త**
ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో భాగంగా సంతనూతలపాడు మండలం మైనంపాడు డైట్ కళాశాల ఆవరణలో గురువారం నాడు తెలుగు యువత ఆధ్వర్యంలో టీడీపీ నేత ఆళ్ల అవినాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్స్‌ను మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి, డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావులు ప్రారంభించారు. ఈనెల 18వ తేదీన ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు విజేతలకు బహుమతులు పంపిణీ చేయనున్నట్లు టీడీపీ నాయకులు ఆళ్ల అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, ఎంపీడీవో డి.సుబ్బాబాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు, హెచ్ఎం నరసింహారావు, మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు, ఉప సరనంచ్ గుండవరపు సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆళ్ల రంగయ్య, టీడీపీ నాయకులు నలుమోతు శ్రీను, బొడ్డపాటి చంద్రశేఖర్, చిట్టంశెట్టి శ్రీనివాసరావు,పాతూరి రాంబాబు,నల్లూరి గోపి,ఎన్.సుబ్బారెడ్డి, ఎం.రామకృష్ణారెడ్డి, కట్టా సుబ్బారావు, బొడ్డపాటి రమణారావు, ఆళ్ల బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీవో ఆఫీస్‌లో లయన్స్‌క్లబ్ మెడికల్ క్యాంపు

### - మోటారు వాహనాల తనిఖీ అధికారి



**దర్శి, జనవరి 8, (ప్రభాతవార్త**
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా దర్శి మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయంలో లయన్స్ క్లబ్ సహకారంతో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, క్యాబ్, స్కూల్ బస్సుల్ల ఐవర్లు 115 మందికి కంటి పరీక్షలు, హెల్త్ చెకప్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంవీఐ పి.రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. కంటి చూపు సమస్యలు ఉన్న వారు డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయని అందువల్ల రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ కంటి వైద్య నిపుణులు డాక్టర్ బి.గీతా పద్మ కంటి పరీక్షలు నిర్వహించగా, లయన్స్ క్లబ్ సభ్యులు కోట హనుమంతరావు, వెల్నాటి స్వాములు, కే.విద్యాసాగర్, ఎన్.మధు, పి.సత్యం, పి.గుప్తా, రవాణా శాఖ కానిస్టేబుల్ వి.ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

### శాంతి భద్రత పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ సెర్చ్

### - దర్శి పట్టణ శివారులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన దర్శి పోలీసులు



**దర్శి, జనవరి 8, (ప్రభాతవార్త**
శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు దర్శి డీఎస్పీ బి.లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో దర్శి పట్టణ శివారులోని శివరాజ్ నగర్ ఏరియాలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సెర్చ్‌లో దర్శి సీఐ వై.రామారావు సర్కిల్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు, కురిచేడు, దొనకొండ ఎస్సైలు, దర్శి ట్రాఫిక్ ఎస్సై ఎం.మురళి, కే.కమలాకర్, శివ, త్యాగరాజు, భాషాలు అలాగే సుమారు 50 మంది పోలీసు సిబ్బందితో కలిసి శివరాజ్‌నగర్‌ను జల్లెడ పట్టడం జరిగింది. అనంతరం దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సీఐ, ఎస్సైలు, సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**దర్శి, జనవరి 8, (ప్రభాతవార్త**
దర్శి కొత్తరెడ్డిపాలెం వాస్తవ్యులు ఆవుల వెంకట సుబ్బారెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా దర్శి శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం,పండ్లు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం నిర్వహించిన వారు వారి భార్య వెంకట లక్ష్మమ్మ, కుమారుడు ఆవుల శివారెడ్డి, కోడలు జ్యోతి, చిన్న కుమారుడు ఆవుల ఏడుకొండలురెడ్డి, కూతురు కోనం రజిని అల్లుడు రాఘవరెడ్డి, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎస్టీఓకు అభినందనలు తెలిపిన యూటీఎఫ్ దర్శి డివిజన్



**దర్శి, జనవరి 8, (ప్రభాతవార్త**
దర్శి సబ్ ట్రెజరీ అధికారి మల్లీశ్వరి కలిసి యూటీఎఫ్ దర్శి డివిజన్ పక్షాన అభినందనలు తెలియ జేయడం జరిగింది. దర్శి సబ్ ట్రెజరీ పరిధిలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకుగొప్ప సర్వీసులు అందిస్తున్నారని, ట్రెజరీ చిత్రలో ఉద్యోగులకు ఏ సమస్య ఉన్నా తన సమస్యగా భావించి వెంటనే స్పందిస్తున్నారని అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కే.రామారావు, ముండ్లమూరు మండల అధ్యక్షులు ఎస్.తిరుపతిరెడ్డి, కురిచేడు మండల కోశాధికారి మణికుమార్,దర్శి మండల సహాధ్యక్షులు ఎస్.ఏడుకొండలు, కోశాధికారి జే.రవికుమార్,గౌరవ అధ్యక్షులు వి.రామిరెడ్డి,సహాధ్యక్షులు ఎల్ఆర్ స్రవంతి, మహిళా కార్యదర్శి బి.జ్యోతి, సత్యవాణి, భ్రమరాంబ, జిల్లా కౌన్సిలర్ బి.అనసూయ, మండల కార్యదర్శులు జి.వీరాంజనేయులు, సీహెచ్ సుబ్బారావు,రంగారావు, సీనియర్ సంఘ బాధ్యులు వెంకటరెడ్డి, ప్రసాదరావు,భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడులో 700 పాస్ పుస్తకాలు పంపిణీ



**బల్లికురవ, జనవరి 8, (ప్రభాతవార్త**
అన్నదాతలకు అన్ని విధాల అండగా ఉండేందుకు ప్రభుత్వం మరింత పాదర్శకతతో వ్యవహరిస్తూ, రాజముద్రతలతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తహసీల్దార్ రవి నాయక్ అన్నారు. మండలంలోని ఎస్ఎల్‌గుడిపాడు గ్రామంలో గురువారం జరిగిన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారులను మరింత జవాబుదారీతనంతో వ్యవహారించేలా, ఎప్పటికప్పుడు శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.పాలనాపరమైన వ్యవహారాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అందరికి అన్నం పెట్టే అన్నదాత ఆర్థికంగా మరింత సుభిక్షంగా ఉండేందుకు ప్రభుత్వం అందజేస్తున్న అనేక రైతు సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ఆయన రైతులకు వివరించారు.

### నేడు బల్లికురవలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ పండుగ

### - హాజరు కానున్న మంత్రులు గొట్టిపాటి, బీసీ జనార్ధన్‌రెడ్డి



**బల్లికురవ, జనవరి 8, (ప్రభాతవార్త**
పలు అభివృద్ధి క్యాక్రమాల ప్రారంభోత్సవం, భూమి పూజ కార్యక్రమాలలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిలు నేడు బల్లికురవ మండలంలో పర్యటించనున్నారు. మంత్రుల పర్యటన ఈ విధంగా కొనసాగనుంది. ముందుగా ఉదయం 10.15గంటలకు 4కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన అద్దంకి- సంతమాగులూరు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన, ఉదయం 10.30గంటలకు రూ.2 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వంతెన ప్రారంభోత్సవం, 10.45 గంటలకు రూ.50లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మండల ప్రజా వైద్యశాల భవనం, 11గంటలకు రూ.1.64 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల వసతి గదుల ప్రారంభోత్సవం, ఉదయం 11.15గంటలకు కొత్తపాలెంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవం, ఉదయం 11.30గంటలకు రూ.8.80 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన పర్చూరు- పెద్దజాగర్లమూడి- పూరిమెట్ల రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మధ్యాహ్నం 12గంటలకు బల్లికురవ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాలలో మంత్రులు పాల్గొననున్నారు.

### మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా నగదు అందజేత



**మార్టూరు, జనవరి 8, (ప్రభాతవార్త**
బాపట్ల జిల్లాలో గత సంవత్సం జులై నెలలో రేణంగివరం హైవే వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పంగులూరు మండలం సీఆర్పీ మట్టకొయ్య మోషే కుటుంబాన్ని బాపట్ల సమగ్ర శిక్ష ఎఫ్ఏఓ సైదావలి, ఏఎంఓ మోజేష్ గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.వారికి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.5లక్షల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సీఆర్పీ ఫెడరేషన్ అధ్యక్షులు గద్దె రమేష్ పాల్గొన్నారు.

### శ్రీలక్ష్మీకి కరణం నివాళి



**బల్లికురవ, జనవరి 8, (ప్రభాతవార్త**
బాధ్యతాయుతమైన అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ రొటేరియన్‌గా అద్దంకి పట్టణానికి చెందిన నర్రా శ్రీలక్ష్మీ తన హయాంలో ఎందరో విద్యార్థుల భవితకు బంగారు బాట వేశారని మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు.నర్రా శ్రీ లక్ష్మీ దశదిన కర్మలో భాగంగా, గురువారం అద్దంకి పట్టణంలోని మధురానగర్‌లో జరిగిన ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కట్టా రామ కోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ లెక్చరర్‌గా పని చేస్తూ కళాశాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట అద్దంకి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అడుసుమల్లి కిషోర్‌బాబు, భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జి జాగర్లమూడి యల్లమందరావు, అద్దంకి మాజీ ఎంపీపీ పరిటాల రామయ్య, మన్నే రామారావు, పలువురు పట్టణ ప్రముఖులు ఉన్నారు.

### గ్రంధాలయ పుస్తకాలు బహుకరించిన యుఐఐఐ అండ్ కెట్స్ సంస్థలు



**మార్టూరు, జనవరి 8, (ప్రభాతవార్త**
మండలంలోని కొలలపూడి గ్రామంలోని ఏప ప్రాథమిక పాఠశాలకు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి అవసరమైన ఛాయా చిత్రాలతో కూడిన వివిధ రకాల 350 గ్రంధాలయ పుస్తకాలు యుఐఐఐ అండ్ కెట్స్ సంస్థల ప్రతినిధి సీఏ ప్రసాద్, మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్రామ్ నాయక్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలలపూడి పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ కృష్ణమోహన్, సీఆర్పీ పి.శ్రీనివాసావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**మార్టూరు, జనవరి 8, (ప్రభాతవార్త**
బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మార్టూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగింది. బాధితులు కడమళ్ళ సిలువ కుమారికి రూ.62వేలు, భోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.1,96,000ల మంజూరైన నగదు చెక్కులను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన



**నాగులుప్పలపాడు, జనవరి 8, (ప్రభాతవార్త**
జిల్లాఎస్పీ ఆదేశాలమేరకు నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్ వద్ద వాహనదారులకు ఎస్సై ఎస్కే రజియా సుల్తానా బేగం రహదారి భద్రతపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులతో మాట్లాడుతూ .ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలను వేగంగా నడపరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు ఉన్నారు.

### విజయ్, బాబులను మర్యాదపూర్వకంగా కలిసిన మండల జనసేన యువ నాయకులు



**నాగులుప్పలపాడు, జనవరి 8, (ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్‌ని, సంతనూతలపాడు నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి కందుకూరు బాబులను మద్దిపాడు మార్కెట్ యార్డు డైరక్టర్ కొణిజేటి ధనుష్, చీమకుర్తి టౌన్ ప్రెసిడెంట్ తాతినేని రాము, నాగులుప్పలపాడు మండల జనసేనపార్టీ యువ నాయకులు పల్లపోతు సాయి చరణ్, కొండపి బ్రహ్మం,భీమవరపు సుధీర్,షేక్ షాదిక్‌లు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య



**దర్శి, జనవరి 8, (ప్రభాతవార్త**
దర్శి మున్సిపాలిటీ పరిధిలోని శివరాజ్‌నగర్ నందు నిర్మిస్తున్న సైడు డ్రైన్స్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులను చేపట్టడమే నా ధ్యేయమని దర్శి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న మాకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీరామమూర్తి, నాయకులు బత్తుల రామగిరి తదితరులు పాల్గొన్నారు.

# "పోత్తి" పాశురం

### - ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు





**ఒంగోలుకల్చరల్,జనవరి 8,(ప్రభాతవార్త**
భగవంతుని పాదాలకు శరణాగతి సమర్పించి మంగళ నీరాజనాలు అర్పించడమే భగవంతునిపై భక్తుల నిజమైన ప్రేమకు నిదర్శనమని టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. గాంధీరోడ్డులోని గీతా మందిరంలో తిరుప్పావై ప్రవచనాలలో గీతా మందిరం భక్త బృందం జ్యోతులతో స్వామి వారికి మంగళ నీరజనాలు సమర్పించారు. తిరుప్పావై పాశురాలలో "పోత్తి" పాశురం విశిష్టమైనదనిపొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు.లోకాలను రక్షించే శ్రీకృష్ణ పరమాత్మకు రక్షణకల్పించాలన్న భక్తుల ప్రేమకు నిదర్శనం ఈ పాశురంలోని అంతరార్థమని వివరించారు.గీతా మందిరం మహిళా భక్త బృందం రాధాకృష్ణులు, గోదాదేవి వేషధారణతోఅలరించారు. శ్రీకృష్ణుడు ముందు పూలతో చిట్టి పాదాలను ఏర్పాటు చేసి వాటి చుట్టూ జ్యోతుల వెలిగించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. టిటిడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సంతపేటలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనంలో భాగంగా ఆండాళ్ గోష్టి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేంకటేశ్వర స్వామివారికి జ్యోతులు వెలిగించి మంగళహారతులు సమర్పించారు.

## దర్శి నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు

### - 23 హెల్త్ క్లినిక్‌ల అభివృద్ధికి 7 కోట్ల నిధులు మంజూరు

### - ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌కి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కృతజ్ఞతలు



**దర్శి, జనవరి 8, (ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ గ్రామీణ హెల్త్ క్లీనిక్‌ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అభిప్రాయపడ్డారు. దర్శి నియోజకవర్గంలోని 23 హెల్త్ సెంటర్ల అభివృద్ధికి దాదాపు 7 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం శుభపరిణామమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి దర్శి ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 18 నెలల కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న పాలనలో మన నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం అభివృద్ధిలో మరో ముందుడుగుగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆనందం వ్యక్తం చేశారు.

### నిరుపేద కుటుంబానికి లయన్స్‌క్లబ్ బియ్యం వితరణ



**దర్శి, జనవరి 8, (ప్రభాతవార్త**
లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్, జిల్లా గవర్నర్ చందోలు హరిప్రసాదరావు పిలుపు మేరకు హంగర్ సర్వీస్ వీక్‌లో భాగంగా జనవరి 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు తొమ్మిది రోజులు వివిధ రకాల సేవా కార్యక్రమాలను జిల్లా గ్యాట్ మార్కెటింగ్ చైర్ పర్సన్ కల్లూరి విద్యా సాగర్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రతి రోజు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో ఆరవ రోజు దర్శి పట్టణం అద్దంకి రోడ్డులోని ఆటో నగర్‌లో నివాసం ఉంటున్నటువంటి ఇద్దరు నిరుపేద కుటుంబ సభ్యులకు సుమారు రూ.6వేలు రూపాయలువ ఇలువ గల రైస్ బ్యాగ్, నిత్యవసర వస్తువులు, పండ్లు మొదలగు వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ నిత్యవసర వస్తువులను క్లబ్ సభ్యులు గుడిపల్లి శ్రీధరరావు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్నేహ క్లబ్ సెక్రటరీ పానుగంటి సత్యనారాయణ గుప్తా, క్లబ్ ట్రెజరర్ గుడిపాటి అశోక్, స్నేహక్లబ్ సభ్యులు బిజ్జం నాగార్జునరెడ్డి, గుడిపల్లి శ్రీధరరావు, గువ్వల శ్రీనివాసరెడ్డి, ధనిరెడ్డి వెంకటరెడ్డి, ఆశా వర్కర్ జే.సుశీల, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఉద్యమానికి మార్గదర్శి మార్పు బాలకృష్ణమ్మ

### - ఏపీటీఎఫ్ సంస్మరణ సభలో నేతల నివాళులు



**మార్కాపురం, జనవరి 8, (ప్రభాతవార్త**
ఉపాధ్యాయ లోకానికి ప్రాతఃస్మరణీయుడు మార్పు బాలకృష్ణమ్మ సంస్మరణ సభను ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మార్కాపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేవిజి కీర్తి మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు ఆజన్మాంతం స్మరించదగ్గ గొప్ప ఉపాధ్యాయ ఉద్యమ నేత మార్పు బాలకృష్ణమ్మ అని కొనియాడారు. నేడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ సాధించిపెట్టిన మహనీయుడు ఆయనేనని గుర్తుచేశారు. మార్కాపురం జిల్లా గౌరవ సలహాదారు వై శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేల్స్ సాధించి పెట్టిన ఉద్యమ నాయకుడిగా మార్పు బాలకృష్ణమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సభాధ్యక్షులు ఆర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాలకు అత్యంత విలువైన ధర్నా అనే ఉద్యమ రూపాన్ని పరిచయం చేసిన స్ఫూర్తి ప్రదాతగా మార్పును ప్రశంసించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగ స్వామి మాట్లాడుతూ మార్పు ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందజేయడం ఏపిటిఎఫ్ బాధ్యత అని తెలిపారు. జిల్లా గౌరవ సలహాదారు ఎం బాలరాజు మాట్లాడుతూ మార్పు బాలకృష్ణమ్మ రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా ఎన్నికై పీడీఎఫ్ ఫ్లోర్ లీడర్‌గా సేవలందించారని పేర్కొన్నారు. సీనియర్ కార్యకర్త డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్పు ఉద్యమ పంథా అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శేషు కుమార్, ఎస్‌సి కుమార్, జి పాండు, ఎస్‌కే రఫీ, డి శ్రీనివాసులు, బి జోసెఫ్, అన్వర్, ముసలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో కమలా హైస్కూల్ పీఈటీ ఎస్ రజనీష్ సత్తా

### - నాలుగు బంగారు పతకాలతో అంతర్జాతీయ పోటీలకు ఎంపిక




**మార్కాపురం, జనవరి 8, (ప్రభాతవార్త**
హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 6, 7 తేదీలలో నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌లో కమలా హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ రజనీష్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. 35సంవత్సరాల వయసు కేటగిరీలో పాల్గొన్న రజనీష్ 100మీటర్లు, 50మీటర్లు, హైజంప్, 400మీటర్ల రిలే రన్నింగ్ విభాగాల్లో నాలుగు బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకున్నారు. ఈ ఘన విజయంతో ఆయన ఏప్రిల్ నెలలో థాయిలాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఈవెంట్స్‌కు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ పి శివశంకర్, కమలా హైస్కూల్ కరస్పాండెంట్ పి. పవన్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్ సింధూజ, స్కూల్ ప్రిన్సిపాల్ డా స్వరూప్ రంజన్‌తోపాటు ఉపాధ్యాయ బృందం రజనీష్‌ను ఘనంగా అభినందించారు. రాష్ట్రానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

### మౌలిక వసతుల కోసం ఇందిరమ్మ కాలనీ వాసుల ఆవేదన

### - ఫేస్-2లో కాంగ్రెస్ నేతల పర్యటన



**మార్కాపురం, జనవరి 9, (ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-2లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాలనీలో పర్యటించిన ఆయన, స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీలో సరైన రోడ్లు లేకపోవడంతో రవాణా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అలాగే తాగునీటి సరఫరా లేక రోజువారీ అవసరాలకే ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. 2007 సంవత్సరంలో ప్రారంభమైన ఈ కాలనీ చుట్టుపక్కల ప్రాంతాలు కాలక్రమేణా విస్తరించడంతో ప్రస్తుతం దాదాపు 2వేలకు పైగా ప్లాట్లు ఉన్నప్పటికీ, ఇప్పటికీ రోడ్లు, నీటి సౌకర్యాలు ఏర్పాటు కాలేదని డాక్టర్ మహబూబ్ వలి విమర్శించారు. మౌలిక వసతుల లేమి కారణంగా ప్రజలు తమ కుటుంబాలతో ఇక్కడ నివసించేందుకు వెనుకాడుతున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ కాలనీ పేరుతో ఈ ప్రాంతాన్ని మంజూరు చేశారని గుర్తు చేసిన ఆయన, ప్రభుత్వాలు మారినా కాలనీ విస్తరణ తప్ప అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని ప్లాట్ నంబర్లకు వెళ్లేందుకు కూడా సరైన రోడ్లు లేని దుస్థితి ఉందన్నారు. ఇందిరమ్మ కాలనీ ఫేస్-2లో తక్షణమే రోడ్లు, తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ వద్దు బ్రో" నినాదంతో ర్యాలీ

**- శాంతి భద్రతలే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా కార్డన్ సెర్చ్ - 74 బైక్‌లు స్వాధీనం**




**మార్కాపురం, జనవరి 9,ప్రభాతవార్త**
శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా మార్కాపురం జిల్లా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించింది. జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం సీఐ సుబ్బారావు నేతృత్వంలో ఎస్టేట్ కాలనీలో నిర్వహించిన తనిఖీల్లో సరైన పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాలనీ అంతటా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా కనిగిరి డీ ఎస్పి పి సాయి ఈశ్వర యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి, పామూరు సబ్ డివిజన్‌ల పరిధిలో తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించి 50 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో" నినాదంతో చెక్‌పోస్ట్ నుంచి పామూరు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేసి యువత, ఆటో డ్రైవర్లు, వ్యాపారులకు అవగాహన కల్పించారు. నేర నియంత్రణకు ప్రజల సహకారం అత్యవసరమని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు లేదా అనుమానాస్పద వ్యక్తుల సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100కి తెలియజేయాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి



**రాచర్ల, జనవరి 8, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని మండల ఎంఈఓ గిరిధర్ శర్మ అన్నారు. ఒద్దులవాగుపల్లి ఎయిడెడ్ ఉన్నత మరియు ప్రైమరీ పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, గైర్హాజరు, మధ్యాహ్న భోజన వివరాలను రికార్డులు పరిశీలించి తెలుసుకున్నారు. టెన్త్ స్టడీ అవర్స్, ఎఫ్ ఏ-3 ఎగ్జామ్స్ ఉపాధ్యాయుల ఇన్ఫర్మేషన్, స్టేటస్ హ్యాండ్ బుక్ వెరిఫికేషన్ పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. అనంతరం జేపీ చెరువు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పట్టణాభివృద్ధికి నిధులు, పనుల వేగవంతంపై

# మున్సిపల్ మంత్రితో ఎంపీ-ఎమ్మెల్యే భేటి



**మార్కాపురం, జనవరి 9,ప్రభాతవార్త**
వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని పట్టణాలు, మున్సిపాలిటీలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్ల విస్తరణ, పారిశుద్ధం వంటి మౌలిక సదుపాయాలపై మంత్రితో వారు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మార్కాపురం పట్టణంలో మున్సిపల్ పరంగా ఎదురవుతున్న సమస్యలు, కొత్త అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు, ప్రతిపాదిత ప్రాజెక్టులపై దృష్టి సారించాలని మంత్రిని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పట్టణాభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలని, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని నేతలు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన మంత్రి పి. నారాయణ సంబంధిత అంశాలను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ భేటీ ద్వారా ఒంగోలు పార్లమెంట్ పరిధి మరియు మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గౌతమ్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంపులు



**కంభం, జనవరి 8, ప్రభాతవార్త**
కంభం గౌతమ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈనెల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు కంభం మండలం లింగోజిపల్లి మరియు ఔరంగాబాద్ గ్రామాలలో పారిశుద్ధ్య పనులులో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేసినట్లు కళాశాల చైర్మన్ రాంభూపాల్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో, అధ్యాపక బృందం కూడా పాల్గొని ఆ రెండు గ్రామాలలో పారిశుద్ధం, పరిశుభ్రత పచ్చదనం అలాగే నీటి వృధా, ప్లాస్టిక్ వాడక నిషేధం కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గాయం మహేశ్వర రెడ్డి, ప్రోగ్రాం అధికారి పి కనక దుర్గారావు, కాలే రామాంజనేయులు, కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సంగపేటలో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ



**రాచర్ల, జనవరి 8, ప్రభాతవార్త**
మండలంలోని సోమిదేవిపల్లి పంచాయతీ పరిధిలోని సంగపేట గ్రామంలో గురువారం ఆయన కొత్త పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశిల్దార్‌ఎల్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ ఫోటోతో తీసుకున్న పాస్ పుస్తకాలను తమకు అందజేసి వాటి స్థానంలో ఇప్పటి ప్రభుత్వం రాజముద్రతో పంపిణీ చేసిన కొత్త పాస్ పుస్తకాలు తీసుకోవాలని అన్నారు. ఇంకా ఎవరైనా తీసుకొని వారు ఉంటే సచివాలయాలకు వెళ్లి త్వరగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి వై స్వాతి, సచివాలయ సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందుల సతీమణి వసంతలక్ష్మీ



**పొదిలి, జనవరి 8, ప్రభాతవార్త**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మీ గురువారం మండలంలో 8 మందికి సీఎం సహాయనిధి కింద మంజూరైన మొత్తం రూ. 3,25,476లకు సంబంధించి చెక్కులను పంపిణీ చేశాఉ. గతంలో వివిధ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుని ఆరోగ్యం మెరుగుపడిన లబ్దిదారులకు ఈ చెక్కులను టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఆమె అందజేశారు. గార్లదిన్నె, మునగపాడు, పెద్దారికట్ల గ్రామాల్లో ఇరువురి చొప్పున నాగిరెడ్డిపల్లి, వాగుమడుగు గ్రామాల్లో లబ్దిదారులకు ఒక్కొక్కరికి ఈ నగదు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ మూరబోయిన బాబురావు, మాజీ మండల టీడీపీ కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి జవ్వాజి బాసపతి నాయుడు, వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, భీమాంజనేయరెడ్డి, కృష్ణారెడ్డి, రమణయ్య, తెలుగు యువత కార్యదర్శి మువ్వా కాటంరాజు, ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతిక విధానాలపై విజ్ఞాన సందర్శన



**పొదిలి, జనవరి 8, ప్రభాతవార్త**
మండలంలోని విజవర్తిపాడులో ఉద్యానశాఖ రైతులకు ఆత్మా సౌజన్యంతో ఉద్యాన పంటలలో అధునాతన సాంకేతిక విధానాలపై విజ్ఞాన సందర్శన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేసినట్లు ఉద్యాన శాఖ అధికారి రమేష్‌దాసు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నీటి గుంత, రక్షణ సేద్యంలో షేడ్ నెట్లు, శాశ్వత పందిరి అధికసాంద్రత లో మామిడి సాగులో సాంకేతిక పరిజ్ఞానం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి కొనకనమిట్ల మండలం నుంచి ఇంజివర్తిపాడు, నాగిరెడ్డిపల్లి, మార్కాపురం మండలం నుంచి నాయుడుపల్లి, పెద్ద యాచవరం రైతులు, ఉద్యాన సహాయకులు, గార్లదిన్నె శివ శంకర్ నాయక్, వద్దిమడుగు సలోని, గరిమినపెంట తనుజులు పాల్గొన్నారు.

## 10న శ్రీరంగనాయక స్వామివారి కళ్యాణ మహోత్సవం



**రాచర్ల, జనవరి 8, ప్రభాతవార్త**
మండలంలోని జేపీ చెరువు సమీపంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో 10వ తేదీ శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో మల్లవరపు నాగయ్య తెలిపారు. నూతన సంవత్సర ప్రారంభ రెండవ శనివారం, కొత్త పాలక మండలి సభ్యుల సమక్షంలో స్వామివారి కళ్యాణ కార్యక్రమం జరుగుతున్నందున భక్తులు ప్రజలు పాల్గొని కళ్యాణాన్ని కనులారా వీక్షించాలన్నారు. కళ్యాణంలో పాల్గొనదలచిన దంపతులు రూ.1516లు కళ్యాణ కట్టడి చెల్లించి రశీదు పొందాలని, అదేవిధంగా సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



**లింగసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త**
లింగసముద్రం మండలంలో చిన్న పవని, పెద్దపవని గ్రామాల పరిధిలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను గురువారం ఇన్‌చార్జి మండల వ్యవసాయాధికారి సీహెచ్ దుర్గ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ఎరువుల వ్యాపారులందరికి యూరియా అధిక ధరకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించిన తగిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తమకి కావాల్సిన ఎరువులు మండలంలోని లైసెన్స్ డీలర్ల వద్ద నిర్ణీత ధరకే ఎరువులను కొనుగోలు చేసి రసీదు తప్పనిసరిగా పొందాలని సూచించారు. అదే విధంగా రైతులకు కావాల్సిన ఎరువులు, తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్రం, సొసైటీ ద్వారా తెప్పించి ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు.

## మీ భూమి మీ హక్కు రైతులకు ప్రభుత్వ హామీ



**లింగసముద్రం, జనవరి 8, ప్రభాతవార్త**
మీ భూమి మీ హక్కు రైతులకు ప్రభుత్వం హామీ ఇస్తుందని తహసీల్దార్ హనుమాయమ్మ తెలిపారు. మండలంలోని తూర్పు రాజుపాలెం గ్రామంలో తహసీల్దార్ హనుమాయమ్మ అధ్యక్షతన రాజముద్రతో రైతులకు రీ సర్వే చేయబడిన గ్రామాలకు సంబంధించి, పట్టాదారు పాస్ బుక్ గ్రామ సభలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పట్టాదారు పాస్ పుస్తకంపై క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, స్మార్ట్ ఫోన్ ద్వారా ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని తెలిపారు. దీని వల్ల రికార్డులు ట్యాంపరింగ్ ఒకరి భూమిని మరొకరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వంటి అక్రమాలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. గతంలో ఇచ్చిన పాస్ బుక్ రిటన్ చేసుకొని కొత్త పాస్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని, రైతులు వినియోగించుకోవాలన్నారు. రైతులచే ఈకేవైసీ చేయించుకుని పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆర్ఐ ఎం.రమణయ్య, వీఆర్వో, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### చలి మంటల్లో కాలు కాలి రోడ్డు పక్కన పడి ఉన్న యాచకుడికి ముస్లిం సొసైటీ చికిత్స




**యర్రగొండపాలెం, జనవరి 8, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలో ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు మానవత్వంతో స్పందించి పట్టణంలో బిక్షాటన చేస్తూ ఇటీవల చలిమంట కాచుకుంటూ ప్రమాదవశాత్తు కాలు కాలి అనారోగ్యానికి గురై గత కొన్ని రోజుల నుంచి బస్టాండ్ సెంటర్‌లోని డివైడర్లపై పడియున్న అనాధ యాచకుడి పరిస్థితిని చూసి చలించి పంచాయతీ కార్మికుల సహాయంతో సపర్యలు చేసి ఆ యాచకుడికి వైద్యం చేయించారు. గురువారం సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఇస్మాయిల్ సహాయంతో యాచకుడికి హెయిర్‌కటింగ్, స్నానం చేయించి కొత్త దుస్తులు తొడిగి చికిత్సకై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మతిస్థిమితం లేని యాచకుడికి సపర్యలు చేసి ఆసుపత్రికి తరలించడం పట్ల పట్టణంలో స్వచ్ఛంద సంస్థకు చెందిన పలువురు డాక్టర్ ఇస్మాయిల్‌ను అభినందించారు.

# వందరోజుల ప్రణాళికపై అవగాహన



**పుల్లలచెరువు, జనవరి 8, ప్రభాతవార్త**
కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ ఆఫీసర్ వన్ ఇనిస్టిట్యూషన్‌లో భాగంగా గురువారం పుల్లలచెరువు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్ నందు టెన్త్ క్లాస్ స్టూడెంట్స్‌కి వంద రోజుల ప్రణాళిక గురించి ఎంపీడీవో అవగాహన కల్పించారు. వంద రోజుల ప్రణాళిక ఎలా అమలు అవుతుందో పర్యవేక్షించి కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పిల్లలకు మోటివేషన్ చేయడం జరిగింది.

# కలవళ్ళ గ్రామంలో మెడికల్ క్యాంపు



**వలేటివారిపాలెం, జనవరి 8, ప్రభాతవార్త**
వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కలవళ్ళ సచివాలయంలో కలవళ్ళ గ్రామంలో సీహెచ్‌సీ డాక్టర్ ఎస్.శివప్ప ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అనంతరం పారిశుద్ధ్యంపై మండల ఎంపీడీవో శంకరరావు ఆధ్వర్యంలో శానిటేషన్, వాటర్ టెస్టింగ్ పరిశీలించడం జరిగింది. సూపర్‌వైజర్ కే.పద్మావతి, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం, ఎంపీహెచ్‌ఏ, ఆశా కార్యకర్తలు కలవళ్ళ గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించి డాక్టర్ సమక్షంలో మెడికల్ క్యాంపు నిర్వహించి 55 మందికి చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంపీడీవో పంచాయతీ సెక్రటరీ, మహిళా పోలీసు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## టీఆర్ఆర్ కళాశాలలో సంక్రాంతి ముందుస్తు సంబరాలు



**కందుకూరు జనవరి 8 ప్రభాతవార్త**
కందుకూరు పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ షేక్ నాగూర్‌వలి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా చేపట్టే కార్యక్రమాలను విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. ముందుస్తుగా బోగిమంట వేశారు. విద్యార్థులకు ముగ్గులపోటీలు నిర్వహించారు. కోడిపందెం, గాలిపటాల, గంగిరెద్దుని సైతం ప్రదర్శించారు. సంక్రాంతిలో వీటి ప్రాధాన్యత, ఆవశ్యకతను పలువురు అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. తదితర సివిక్స్ అధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావు పర్యవేక్షంచారు. జరిగినవి. సంక్రాంతి పండగలో పిండివంటలు, కొత్తబట్టలు, పొంగళ్లు, కొత్త అల్లుళ్లతో కుటుంబసభ్యులు చేపట్టబోవు ఆనందోత్సాహాలను అధ్యాపకబృందం వివరించారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు ఓ వెంకటేశ్వరరావు, దాసరి శిరీష, మాధవి లక్ష్మి, సీతారావమ్మ, చుండూరుబాబురావు, కట్టాసుబ్బారావు రాజశేఖర్ మాధవరావు శివకుమారితో పాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలోని విజేతలకు ప్రథమద్వితీయ బహుమతులు అందచేశారు.

## పామూరు ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి

### శుభాకాంక్షలు తెలియజేసిన నాయబా(పులి)



**పామూరు, జనవరి 8, ప్రభాతవార్త**
పామూరు పట్టణానికి నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కట్టా అనూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు మాజీ ఐదవ ఎంపీటీసీ షేక్ నాయబా(పులి)

## కందుకూరు బీసీహాస్టల్స్‌ను తనిఖీ చేసిన నిర్మలజ్యోతి



**కందుకూరు జనవరి 8 ప్రభాతవార్త**
హాస్టల్ విద్యార్థుల సంక్షేమం విద్యాభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలని ప్రకాశం జిల్లా వెనుకబడినతరగుతల సంక్షేమశాఖాధికారిణి నిర్మలజ్యోతి సూచించారు. కందుకూరును ఇటీవల ప్రకాశం జిల్లాలో విలీనమైన నేపద్యంలో గురువారం ఆమె కందుకూరు డివిజన్‌లోని తమ శాఖ పనితీరును సమీక్షించారు. తొలుత పట్టణంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్‌అధికారి కార్యాలయంలో ఆమె డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో 11హాస్టల్స్ సంక్షేమాదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పనితీరును సమీక్షించారు. విద్యాభివృద్ధికి సంక్షేమానికి చేపట్టాల్సిన పలు మెళుకవలు సూచించారు. అనంతరం ఆమె పట్టణంలోని బిసి బాలుర వసతిగృహాన్ని, కాలేజి బాలుర హాస్టల్‌ను పరిశీలించారు. స్వచ్ఛబారత్ మిషన్ ద్వారానిర్మిస్తున్న మరుగుదొడ్లను ఆమె పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్ నిర్వహణా తీరుతెన్నులను సంక్షమాధికారి రత్నాకర్, తిరుపతిరావులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థుల విద్యాబోధన మరియు సంక్షేమంపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. విద్యార్థులకు అందుతున్న విద్యాప్రమాణాలు, పారిశుధ్యం, తాగునీరు, వంటగది, స్టోర్‌గది, మరుగుదొడ్ల తదితర వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల విద్యాప్రగతిపైప్రత్యేక నిఘా ఉంచాలని వార్డెన్‌లకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఇందుకు రెమిడియల్ టీచింగ్, 100 రోజుల ప్రణాళికను పాటించాలన్నారు. ఆహారనియమాలు పాటించాలన్నారు. ఇందుకు విరుద్దంగా వ్యవహిరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ జబ్బార్ సంక్షేమాధికారి రత్నాకర్‌తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు. ఇతర వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతిపై నిరంతర నిఘా ఉంచాలి - సోషల్‌వెల్ఫేర్ డీడీ

**- కందుకూరు హాస్టల్‌ను తనిఖీ చేసిన డీడీ నాయక్**



**కందుకూరు జనవరి 8 ప్రభాతవార్త**
హాస్టల్ విద్యార్థుల విద్యాబోధన మరియు సంక్షేమంపై నిరంతరం నిఘా ఉంచాలని ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరక్టర్ ఎన్ లక్ష్మానాయక్ హాస్టల్ నిర్వహకులకు సూచించారు. గురువారం ఆయన కందుకూరులోని సాంఘిక సంక్షేమశాఖ బాలుర వసతి గృహం-1ని ఆకస్మికంగా సందర్శించారు. కందుకూరుడివిజన్‌ను ఇటీవల ప్రకాశం జిల్లాలో కలిపిన నేపద్యంలో ఆయన కందుకూరు విచ్చేశారు. వసతి గృహ నిర్వహణ తీరుతెన్నులనుపరిశీలించారు. అందుబాటులో ఉన్న విద్యాప్రమాణాలు, పారిశుధ్యం, తాగునీరు, వంటగది, స్టోర్‌గది, మరుగు దొడ్లు తదితర వసతులును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాప్రగతిపై ప్రత్యేక నిఘా ఉంచాలని వార్డెన్‌లకు సూచించారు. 100శాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఇందుకు రెమిడియల్ టీచింగ్, 100రోజుల ప్రణాళికను పాటించాలన్నారు. విద్యా ప్రగతితోపాటు నైపుణ్యాభివృద్దికి కృషిచేయాలని నాయక్ సూచించారు. ఆహార నియమాలు పాటించాలన్నారు. ఇందుకు విరుద్దంగా వ్యవహిరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.రమేష్ మరియు ఇతర వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల విద్యాభివృద్ధికి మిత్రుల సేవా కార్యక్రమం



**సింగరాయకొండ,జనవరి 8,ప్రభాతవార్త**
పట్టణానికి చెందిన కీ.శే. అనుమల చంద్రశేఖర్ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన మిత్రులు బాలికల విద్యాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారంసింగరాయకొండ మండలం బింగినపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి నుంచి ఐదో తరగతికి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థినులకు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే అదే పాఠశాలలో చదువుతున్న ఇతర విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మిత్రబృందం మాట్లాడుతూ, తమ బాల్య మిత్రుడు అనుమల చంద్రశేఖర్‌కు విద్యపై ప్రత్యేకమైన ఆసక్తి ఉండేదని తెలిపారు. ఆయన జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, ఇదిఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అనుమల చంద్రశేఖర్ ఆశయాలను ఆయన మిత్రులు కొనసాగించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య మాట్లాడుతూ, విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుతారని పేర్కొంటూ, కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగానికి తోడ్పడే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మసనం మాలిరావు, కూనపు విజయ్‌కుమార్, జి.అశోక్ చక్రవర్తి, మహమ్మద్ హమీద్‌తో పాటు అనుముల జగదీష్, అనుమల రుద్రమూర్తి, విజయ్ బాదురే, రవి కుమార్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

**- కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో బి.రఘురామ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**



**త్రిపురాంతకం, జనవరి 8 ,ప్రభాతవార్త**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.రఘురామ్ తెలియజేశారు. పలువురు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్ ఆమోదం పొందిన బిల్లును వ్యతిరేకిస్తూ గురువారం సిపిఎం త్రిపురాంతకం శాఖ పరిధిలోని మేడపి, యండూరివారి పాలెంలలో కరపత్ర ప్రచారం నిర్వహించారు. కరపత్ర పంపిణీలో సిపిఎం నాయకులు బి రఘురామ్, వైటి ఆంజనేయులు, వై లాబాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి రఘురామ్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ మనువాద రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న మోడీ చర్యలను తెలిపారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఏకపక్షంగా మార్చిందని, ఈ మార్పులు గ్రామీణ ప్రజల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తాయని తీవ్రంగా విమర్శించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించడానికి గ్రామీణ స్థాయిలో ప్రజలను చైతన్యంచేసి, సమీకరించేందుకే ఈ కరపత్ర ప్రచారమని వారు తెలిపారు. పార్లమెంట్ లో ఎటువంటి చర్చలను అనుమతించకుండానే బిల్లును ఆమోదించి చట్టాన్ని స్కీమ్‌గా మార్చడం ప్రజాస్వామ్య విరుద్ధమని తీవ్రంగా మండిపడ్డారు. వైటి ఆంజనేయులు మాట్లాడుతూ. ప్రజల మధ్య వైరుధ్యాలు సృష్టించి ఉపాధి హామీ చట్టాన్ని కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తున్నట్లు ధ్వజమెత్తారు. తమకు తాము దేశభక్తులుగా చాటి చెప్పుకునే కుహనా రాజకీయ నేతలు పేదప్రజలకు పోషకాహారం అందించినపుడే నిజమైన దేశభక్తులని స్పష్టం చేశారు. పేదలకు ఉపాధి, భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తో పాటు, వ్యవసాయ అభివృద్ధికి దోహద పడినట్లు గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం కులాలు, మతాలు పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నట్లు ఆరోపించారు. కేంద్రప్రభుత్వ చర్యలకు నిరసనగా గ్రామంలో పేదలు కదలాలని తెలిపారు. వై లాభాన్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం రద్దు చేసే కుట్ర లో కూటమి ప్రభుత్వం కూడా భాగస్వామ్యం ఉందన్నారు. ఇది దేశసంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు చట్టంలో మార్పులు మాత్రమే అన్నారు. ఈ పథకం మార్పుతో రాష్ట్రాలపై ఆర్థిక భారంమోపే కుట్రగా చట్టం మార్పు తెచ్చినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని కాపాడుకునేందుకు గ్రామీణ స్థాయిలో పోరాటం కు అందరం సిద్ధంగా ఉండాలని వారు తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

**పొదిలి, జనవరి 8, ప్రభాతవార్త**
పొదిలి జూనియర్ కళాశాల ప్రాంగణంలో కమిటీ సభ్యులు ముల్లా బాజీ, ముల్లా మన్సూర్, కాశీం, స్మాటి, కాశీం షహీద్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు క్రికెట్ పోటీలు దాతల సహకారంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, క్రీడలతో పాటు చదువులో కూడా విద్యార్థులు రాణించాలన్నారు. ప్రతి ఒక్కరికి ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి భారీ క్రికెట్ పోటీలను దగ్గరుండి క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నడిపిస్తున్న కమిటీ సభ్యులు ముల్లా బాజీ, ముల్లా మన్సూర్, వరికుంట్ల నిరంజన్, కాశీం, స్మాటి, కాశీం షహీద్ తదితరులను ఎమ్మెల్యే తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి అభినందించారు.



## మంత్రుల జోక్యంతో దుర్గగుడి పవర్ వివాదం, సుఖాంతం

**అద్దంకి , జనవరి 8,ప్రభాతవార్త**



రాష్ట్ర సచివాలయంలో రెండో బ్లాక్ నందు మంత్రులుగొట్టిపాటిరవికుమార్,ఆనం రామనారాయణ రెడ్డిలు సమావేశమై దుర్గగుడి విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై ఇరువురు మంత్రుల సమీసమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు హాజరైన దేవాదాయ, విద్యుత్ శాఖఉన్నతాధికారులు,భక్తుల మనోభావాలకు, ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రుల వారికి సూచించారు. ఇరుశాఖలు సమన్వయంతో సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని, పెండింగ్ బకాయిలు దఫాలుగా చెల్లించేందుకు అంగీకరించిన దేవాదాయశాఖ, సోలార్ ప్లాంట్ వద్ద రెండు 500 కేవీ నెట్ మీటర్ల ఏర్పాటుకు విద్యుత్‌శాఖ అంగీకారంతో భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## వెనిజుల అధ్యక్షుని నిర్భదం, అక్రమం

**అద్దంకి ,జనవరి 8,ప్రభాతవార్త**



వెనెజుల అధ్యక్షులు మధురో దంపతులను అక్రమంగా దాడి చేసి నిర్బంధించిన అమెరికా చర్యలను ఖండించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని సిఐటియు మండల కార్యదర్శి తంగరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర నాయకులు కె రఘుచంద్రబాబు, బుద్ధిస్టు నాయకులు రిటైర్డ్ బ్యాంక్ తాళ్లూరి బాబురావు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక నాయకులు జ్యోతి రమేష్, పాల్గొని మాట్లాడుతూ అమెరికా ప్రపంచ దేశాలపైన ఆధిపత్యాన్ని చలాయించడం కోసం ఇలాంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందని వెనిజులాలో ఉన్న ఆయిల్ నిక్షేపాల కోసం వెనిజులా అధ్యక్షులు మధురో పై మారకద్రవ్యాలు సరఫరా చేస్తున్నారని అబద్ధపు ప్రచారాన్ని సృష్టించి ఈనెల మూడవ తేదీ అర్ధరాత్రి ఆ దేశం పై వెనుజులా రాజధాని కైర నగరంపై దాడి చేసి వెనిజులా అధ్యక్షులు మధురోను వారి భార్యను నిర్బంధించి యుద్ధ విమానంలో అమెరికాకు తరలించి అక్కడ కోర్టులో హాజరు పరిశీ విచారణ పేరుతో ఉపయోగాలు మాపటం దుర్మార్గపు చర్యలను అవలంబిస్తున్న అమెరికా చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని డిమాండ్ చేశారు. ఇది కాక క్యూబా దేశం, చిన్న చిన్న దేశాల పైన దాడులు చేస్తానని బహిరంగంగా ప్రకటించడం ప్రపంచ దేశాలు అంటే ఇంత లెక్కలేని తనము అర్థం అవుతుంది సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పి తిరుపతిరెడ్డి, రావులపల్లి కోటేశ్వరావు రైతు సంఘం నాయకులు అనకా రామాంజనేయులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి ఆదాం ఉసురుపాటి సామ్యూల్ ఆటో వర్కర్ సీనియర్ నాయకులు ఎస్ కే భాష ఫ్రూట్ వెండర్స్ యూనియన్ నాయకులు తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన వైసిపి నేతలు

**అద్దంకి ,జనవరి 8,ప్రభాతవార్త**



రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో అద్దంకి పట్టణానికి చెందిన గోసాల దుర్గాప్రసన్న,(బన్ను),తదితరులు గురువారం కలిసారు.

## నేడు అశోక్‌కుమార్ పర్యటన వివరాలు

**బల్లికురవ, జనవరి 8,ప్రభాతవార్త**



మండలంలోని జమ్మలమడక గ్రామంలో శుక్రవారం అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ మధ్యాహ్నం 1 గంటకు సర్పంచ్ నూనె ప్రభుదాస్ అత్త పందిరి ఏసమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక ఆదాయం

**అద్దంకి, జనవరి 8,ప్రభాతవార్త**



ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక ఆదాయం సాధ్యమని మండల వ్యవసాయాధికారి కొత్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. "ఆత్మ" ప్రకాశం జిల్లా వారి సౌజన్యంతో మండలం లోని రైతులను మార్టూరు మండలం లోని బొబ్బేపల్లి గ్రామంలో దండా వారి వ్యవసాయ క్షేత్ర సందర్శన చేసారు. సుమారు 100 ఎకరాలలో ఏర్పాటు చేసిన షేడ్ నెట్, పాలిహౌస్, పందిరి సాగు, ఇంకుడు కుంటలు, పూల సాగు, కూరగాయల సాగు, నర్సరీ, ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను ఆసక్తిగా పరిశీలించారు. వర్షపు నీటిని ఇంకుడు కుంటల లో నిల్వ చేసి డ్రిప్ ద్వారా వ్యవసాయ మరియు ఉద్యాన పంటలు సాగు చేయడం వలన నీటిలో లవణ శాతం తగ్గి మొక్కలు ఆరోగ్యంగా ఉండి అధిక దిగుబడులు సాధించగలుగుతున్నామని దండా ఆంజనేయులు తెలిపారు.పాలీ హౌస్‌లో పూల మొక్కలు, కీర దోస, కాప్సికం, బీట్ రూట్, క్యాబేజ్, టమోటా సాగు అధిక ఆదాయం సాధ్యమని దండా శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం దండా వీరాంజనేయులు గారి నర్సరీ నీ సందర్శించి మిరప నారు సాగు విధానం పరిశీలించి 85 లక్షల విలువగల ట్రే లలో మిరప విత్తనాలు యంత్ర పరికరాన్ని, 5 టన్నులు నిల్వ సామర్థం గల కూరగాయలు నిల్వ చేసే శీతల గిడ్డంగి ని పరిశీలించారు.పుదీన తైలం తీయు యంత్రాన్ని పరిశీలించారు. పుదీన తైలం వలన కాళ్ళ నొప్పులు, చుండ్రు, జలుబు, దగ్గు, కండరాలు నొప్పులు తగ్గుతాయని ఈ తైలం పలు ఔషధాలు లో ఉపయోగిస్తున్నాయి అని తెలిపారు. కార్యక్రమం లో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు మాట్లాడుతూ విజ్ఞాన యాత్రల వలన సాగులో పలు కొత్త విషయాలు తెలుసుకొని రైతులు ఆధునిక వ్యవసాయ రంగంలో ముందుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, రేణుక, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**అద్దంకి, జనవరి 8,ప్రభాతవార్త**

అద్దంకి పట్టణ విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం అద్దంకి పోతురాజు గండి నుండి ఆర్‌టిసి బస్టాండ్ వరకు, రోడ్డుకు తూర్పు వైపు నిర్మించిన టవర్ లైన్ మీదకు లైన్ మార్చే పనిలో భాగంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు, ఈ లైన్ మార్చే పనుల్లో భాగంగా సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు భవాని సెంటర్,పోతురాజు గండి,ఆర్‌టిసి గ్యారేజీ , బస్టాండ్ ఏరియా , పోలీస్ స్టేషన్ రోడ్డు , కోర్టు, ఎమ్మార్వో ఆఫీసు,బంగ్లా రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా డిఇ ఎం దామోదర్ కోరారు.

## సెల్ రిపేరు, సర్వీసింగ్‌పై ఉచిత శిక్షణ

**అద్దంకి , జనవరి 8,ప్రభాతవార్త**



సెల్ ఫోన్ రిపేరు, సర్వీసింగ్‌పై ఉచిత శిక్షణ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రామీణ ప్రాంత పురుషులకు సెల్ ఫోన్ రిపేర్, సర్వీసింగ్ నందు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లుగా రూడ్ సెట్ సంస్థ డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 19వ తేదీ నుండి ఫిబ్రవరి 18వ తేదీ వరకు 30 రోజులు ఒంగోలులో శిక్షణ ఇస్తామన్నారు. 19 ఏళ్ల నుండి 50 ఏళ్ల లోపు యువకులు తమ వివరాలతో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి, సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ క్రింది ఫోన్ నెంబర్ 9573363141 ను సంప్రదించగలరు.

## శ్రీలక్ష్మికి పలువురు నివాళి

**అద్దంకి, జనవరి 8,ప్రభాతవార్త**



అద్దంకి పట్టణంలోని మధుర నగరంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించిన నర్రా శ్రీలక్ష్మి సంతాప సభ కార్యక్రమం లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నర్రా శ్రీలక్ష్మికి నివాళులర్పించారు. నర్రా శ్రీలక్ష్మి దశదిన కార్యక్రమమునకు వచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ గృహిణిగా, ఉపాధ్యాయురాలుగా కాక సామాజిక సేవలో గౌరవాన్ని తెచ్చుకున్న నర్రా శ్రీలక్ష్మి అందరికీ ఆదర్శనీయమని వాళ్ళ నాన్న నర్రా వెంకటరమణయ్య శ్రీలక్ష్మి భర్త జాగర్లమూడి హనుమ నాకు చిరకాల స్నేహితులని బలరాం అన్నారు. రిటైర్డ్ ఆర్జెడి డాక్టర్ ఉబ్బా దేవ పాలన మాట్లాడుతూ కన్ను తెరిస్తే జననం, కన్నుమూస్తే మరణం రెప్పపాటే జీవిత ప్రయాణం అని మనం మరణించిన తర్వాత మన గురించి పదిమంది మంచిగా చెప్పుకుంటేనే జీవితానికి అర్థం అని అందులో శ్రీ లక్ష్మి ఒకరని దేవపాలన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, మన్నె రామారావు, ధూళిపాళ్ల రామచంద్ర ప్రసాద్, అడుసుమల్లి కిషోర్‌బాబు,విద్యోన్నతి ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ,రోటరీ అధ్యక్షులు బాచిన పూర్ణచంద్రరావు, ప్రొఫెసర్ గొట్టిపాటి ఆంజనేయస్వామి,మలాది శ్రీనివాసరావు,ఆర్కే ట్రావెల్స్ రామకృష్ణ,ఎమ్మెస్సార్ పబ్లికేషన్స్ ఎం.శ్రీనివాసరావు,జాగర్లమూడి ఎల్లమందరావు,మల్లాది శ్రీనివాసరావు,నర్రా గోపాల్,లెవీప్రసాద్,రామాంజనేయులు, వెంకట్రావు,సుబ్బారావు, బాబురావు,శ్రీధర్, శ్రీను, సందిరెడ్డి శ్రీనివాసరావు,పిడి విష్ణు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రమూర్తికి విశిష్ట పురస్కారం

**అద్దంకి, జనవరి 8,ప్రభాతవార్త**



శృంగేరి శంకరమఠంలో గాయత్రీ పరివారక సత్సంగ్,సంస్కృత సంధ్యా,సద్గురు కళాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ప్రముఖ కవి,గజల్ రచయిత, గాయకుడు, సాహిత్యసేవా దురంధరులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి విశిష్టవ్యక్తి పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి డా. పోపూరి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాలిచర్ల బలరామ్ గాయత్రీ పరివారక సత్సంగ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను విశేషంగా ప్రశంసిస్తూ, సంస్థ సేవలను అభినందించారు.తొలుత పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి, త్యాగరాజస్వామి జీవిత విశేషాలు, స్వామివారి ఆరాధనోత్సవ ప్రాముఖ్యతను సభకు వివరించారు.సభా సమ్రాట్టు రత్నాకరరాము సభాసమన్వయకర్తగా వ్యవహరించి సభను ఆసక్తికరంగా నడిపించారు. కాసలనాటి నాగరాజశర్మ, నారాయణం బాలసుబ్రహ్మణ్యం, వారణాసి రఘురామశర్మ, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి రచించిన పుస్తకాలను సభకు పరిచయం చేశారు. ప్రముఖ పద్యకవి డా. చేరెడ్డి మస్తాన్ రెడ్డి, రెంటాల నరసింహారావు, పుట్టంరాజుకు పద్యాశీస్సులు అందించారు.కె.వి.కె. నాగరాజు, కొండముది ధర్మారావు,వాలిచర్ల బలరామ్ తదితర ప్రముఖులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తిని ఘనంగా సన్మానించారు. అనంతరం పుట్టంరాజు గజల్ ప్రాముఖ్యతను వివరిస్తూ తాను రచించిన గజళ్ళను ఆలపించి సభను రంజింపజేశారు.ఈ కార్యక్రమంలో చుండినాగేశ్వరరావు,భాగి రామసుబ్బారావు, ఐ.వి. ఆంజనేయులు, మలాది శ్రీనివాసరావు, కె.వి. పోలిరెడ్డి, జి. శంకర్, పి యల్వీ .నరసింహారావు, కె. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## పేరంగుడిపల్లిలో నేలపాటి చిట్టిబాబు గృహప్రవేశం

**- దద్దాల శుభాకాంక్షలు**

**కనిగిరి, జనవరి 8, ప్రభాతవార్త**



కనిగిరి మండలం పేరంగుడిపల్లిలో మండల వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేలపాటి చిట్టిబాబు- మరియకుమారి నూతన గృహ ప్రవేశకార్యక్రమాన్ని గురువారం శోభాయమానంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, చిట్టిబాబు కుటుంబాన్ని ఆశీర్వదిస్తూ కొత్త ఇల్లు వారికి ఆనందం, ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యం, శాంతి నింపాలని కోరుతూ మనసారా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,ఇండ్ల మాలకొండరాయుడు, ఆవుల భాస్కర్‌రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, బత్తులమాలి,సైకం ఏడుకొండలురెడ్డి, దమ్ము వెంకటయ్య, ఎర్రబెల్లి మాలకొండయ్య, బలసాని యోహోషువ, మల్లెల యాకోబు, పాపబత్తిన నాగేశ్వరరావు, కుమ్మరికుంట రవి, మిఖాయేల్, వీరంరెడ్డి లక్ష్మిరెడ్డి, నేలపాటి విజయ్ కుమార్, నేలపాటి నిర్మల, చెన్నబోయిన గంగయ్య, గూడూరి కరుణమ్మ, జీవరత్నం, మోషే, నేలపాటి అబ్రహం, కత్తి సుకుమార్, మేరి బాబు, గూడూరి ఇర్మియ, నేలటూరి దానియేలు, నేలటూరి దేవయ్య, నేలపాటి రమేష్, నేలటూరి రమేష్, నేలటూరి ఆశీర్వాదం, కొత్తగుంట్ల ప్రకాశం, తదితర స్థానిక నాయకులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధువు కీర్తిని ఆశీర్వదించిన దద్దాల

**కనిగిరి, జనవరి 8, ప్రభాతవార్త**



కనిగిరి మండలం నందనమారెళ్ళ గ్రామంలో వంగెపురం యోహాన్- ప్రేమమ్మల కుమార్తె కీర్తి వివాహ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరై నూతన వధువుకు ఆశీస్సులు అందజేశారు. వివాహబంధం శుభమయంగా సాగి, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ ఆయన వధువు కీర్తి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో జడ్పీటీసీ మడతల కస్తూరిఎడ్డి, మండల పారీన టఅధ్యక్షులు పచ్చ వెంకట సుబ్బయ్య చౌదరి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, బత్తుల మాలి, గులుగులూరి ఆదిరెడ్డి, గులుగులూరి రమణారెడ్డి, గుండపనేని వెంకటరావు చౌదరి, మిట్ట రమేష్‌రెడ్డి, పాపబోయిన నాగేశ్వరరావు,మస్రిస్టీఫెన్, జీవరత్నం,కాసులబాలయ్య, మేకల వెంకటేశ్వర్లు,సైకం ఏడుకొండలురెడ్డి, బసిరెడ్డి కోటిరెడ్డి, పట్నం దేవసహాయం,మోషే,చెన్నయ్య, వంగెపురం భాస్కరరావు,వంగెపురం యోహాను,వంగెపురం శాంసన్, అబ్రహం,మడతల వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ - విద్య,పరిశుభ్రతపై దృష్టి





**కనిగిరి, జనవరి 8, ప్రభాతవార్త**

కనిగిరి ఏపీ మోడల్ స్కూల్‌లో గురువారం ఎంపీడీవో అబ్దుల్ ఖాదర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో సమావేశమై పరీక్షల సిద్ధత, లక్ష్య మార్పులు, పాఠ్యభాగాల అవగాహనపై చర్చించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులతో కూడా మాట్లాడి బోధన విధానాలు, విద్యార్థుల అభ్యాస బాధ్యతలు, ఫలితాల మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. మధ్యాహ్నం భోజనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎంపీడీవో విద్యార్థులతో కలిసి స్వయంగా భోజనం చేసి రుచితనం, పరిమాణంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భోజన పదార్థాల నిల్వ రికార్డులు, పంపిణీ నమోదు పుస్తకాలను పరిశీలించారు. తనిఖీలో భాగంగా సైన్స్ ల్యాబ్, ఆర్వో ప్లాంట్, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. మరుగుదొడ్లు రోజు శుభ్రపరచాలని, పాఠశాల ప్రాంగణాన్ని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

## కనిగిరిలో క్రీడా పండుగ సందడి

**- రిబ్బన్ కట్ చేసి పోటీలకు శ్రీకారం చుట్టిన ఆర్డీవో జి.కేశవర్ధన్ రెడ్డి**

**- యువతతో కలిసి మైదానంలో బ్యాట్ పట్టి క్రికెట్ ఆడిన ఆర్డీవో**

**కనిగిరి, జనవరి 8, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలో సంక్రాంతి వేడుకల సందడి మధ్య శివనగర్ కాలనీ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. 20వ వార్డులోని మైదానంలో ప్రజల హర్షధ్వానాల నడుమ కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి పోటీలను అధికారికంగా ప్రారంభం చేశారు. ప్రారంభోత్సవంలో భాగంగా ఆర్డీవో మైదానంలోకి వచ్చి యువ క్రీడాకారులతో కలిసి బ్యాట్ పట్టి కొన్ని బంతులను ఆడారు. ఆయన ఆడిన సరదా షాట్లు ప్రేక్షకులను ఉత్సాహపరిచాయి. ఈ సందర్భంగా ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి. క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం క్రీడలతో పెరుగుతాయి. ఉన్నత శిఖరాలను అధిరోహించండి అని యువతకు సూచనలు ఇచ్చారు. పోటీలలో కాలనీలు, వార్డుల నుంచి వచ్చిన అనేక జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి మ్యాచ్‌ను చూడడానికి స్థానికుల హాజరు భారీగా ఉండడం విశేషం. సమాజం నుంచి ఇలాంటి కార్యక్రమాలకు వస్తున్న మద్దతు అభినందనీయమని ఆర్డీవో పేర్కొన్నారు. విజయ జట్లను ప్రతిష్ఠాత్మక బహుమతులతో సత్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పౌష్టికాహారం పంపిణీ

**కందుకూరు జనవరి 8 ప్రభాతవార్త**



కందుకూరు పట్టణంలోని ఖాజీపాలెం 16వార్డునందలి కోడ్ నంబరు 33వ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం లబ్దిదారులకు పౌష్టికాహారం పంపిణీచేశారు.ఈ సందర్భంగ టీచరు రహంతున్నీసా మాట్లాడుతూ తన కేంద్రంలో 54మంది లబ్దిదారులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారంను అందచేస్తున్నట్లు తెలిపారు. వీటిని లబ్దిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఆధార్‌కేంద్రంను సద్వినియోగం - ప్రసన్న

**వలేటివారిపాలెం జనవరి 8 ప్రభాతవార్త**



వలేటివవారిపాలెం సచివాలయంలో నిర్వహిస్తున్న ఆదార్ కేంద్రసేవలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర నిర్వాహకురాలు గుర్రం లక్ష్మిప్రసన్న ప్రజలకు సూచించారు. ఆధార్‌కార్డులో ఎటువంటి మార్పులు చేర్పులను ఈ కేంద్రంలో చేయనున్నట్లు తెలిపారు. పేరు,అడ్రస్‌మార్పు,పోన్ నంబరు లింకింగ్ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె గురువారం సూచించారు.

## వేటపాలెం రూరల్ సెక్షన్‌లో విద్యుత్ దాడులు

**- రూ.8.84 లక్షల జరిమాన విధింపు**

**వేటపాలెం, జనవరి 8, ప్రభాతవార్త**



వేటపాలెం రూరల్ సెక్షన్ పరిధిలో గురువారం చీరాల డివిజన్ ఆపరేషన్ ఈఈ కే.జాన్ థామస్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో విద్యుత్ దాడులు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందిని 42 బృందాలుగా ఏర్పాటు చేసి మొత్తం 2540 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో అధిక లోడ్ వినియోగానికి సంబంధించి 39 కేసులు, మాల్ ప్రాక్టీస్‌కు సంబంధించి 6 కేసులు నమోదు చేయగా, వాటికి గాను మొత్తం రూ.8,84,300 జరిమాన విధించినట్లు ఈఈ కే.జాన్ థామస్ తెలిపారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్య నేరమని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు నిరంతరం దాడులు నిర్వహించి జరిమానాలు విధించడం, అవసరమైన చోట చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ దాడుల్లో వేటపాలెం డీఈ పి.శ్రీనివాసరావు, చీరాల డీఈఈ బి.హరిప్రసాద్‌రావు, పర్చూరు డీఈఈ జే.శ్రీనివాసులు, వేటపాలెం రూరల్ ఏఈఈ వి.భాస్కరరావు, చీరాల డివిజన్‌కు చెందిన ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగొల్లపాలెం పాఠశాలకు సరస్వతీ కటాక్షం

**- ఎంఈఓ అజయ్‌బాబు**

**చీరాల(చిన్నగంజాం), జనవరి 8, ప్రభాతవార్త**



కొత్తగొల్లపాలెం పాఠశాలకు సరస్వతీ కటాక్షం ఉందని మండల విద్యాశాఖ అధికారి అజయ్‌బాబు కొనియాడారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల అవిరళకృషి ఫలితమే పాఠశాల విద్యార్థులకు మూడు బహుమతులు వచ్చాయన్నారు. గురువారం చిన్నగంజాం మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో కొత్త గొల్లపాలెం విద్యార్థులు మూడు బహుమతులు సాధించి సత్తా చాటారు. మండల స్థాయి ప్రథమ స్థానంలో ఆవుల నాగకౌశిత, కాంప్లెక్స్ స్థాయి ప్రథమ స్థానంలో బుర్ల దివ్య నాగజ్యోతి, తృతీయ స్థానంలో యల్లావుల పవన్ నిలిచారన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి అజయ్‌బాబు ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పి.రమాదేవి, ఎస్.వెంకట సుబ్బయ్య, ఎన్.శివ నాగమణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాలలో సీఏటీసీ - 6 ఎన్‌సీసీ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన గుంటూరు గ్రూపు కమాండర్

**చీరాల, జనవరి 8ప్రభాతవార్త**





చీరాల పట్టణంలోని వీఆర్‌ఎస్ అండ్ వైఆర్‌ఎన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న కంటైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంపు - 6(సీఏటీసీ) ను గుంటూరు గ్రూప్ కమాండర్ కర్నల్ సుదర్శన్ దూబే సందర్శించారు.ఈ సందర్భంగా క్యాంపు కమాండెంట్ కర్నల్ గోపాల్ త్రిపాఠి,డిప్యూటీ క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ కర్నల్ ఎన్ఎస్ పర్మర్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించిన కర్నల్ సుదర్శన్ దూబే, అనంతరం క్యాంపులో జరుగుతున్న ఐరింగ్ శిక్షణ, తరగతి శిక్షణ కార్యక్రమాలు, క్యాడెట్లు నివస్తున్న వసతి ప్రదేశాలు భోజన సదుపాయాలను పరిశీలించారు. క్యాంపులో అందిస్తున్న శిక్షణా ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎన్‌సీసీ క్యాడెట్లకు అందిస్తున్న శిక్షణ ప్రమాదాలు ప్రశంసనీయం అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లకు అందిస్తున్న శిక్షణను మరింత మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు అడ్జుడెంట్ మేజర్ బీఎస్‌ఆర్‌కే రాజు, సుబేదార్ మేజర్ నజీర్ అహ్మద్, ఏఎన్ఓలు వేదమని, అంకరాజు. సుబేదార్ అవతార్ సింగ్,రవీందర్ సింగ్, రన్బీర్ సింగ్, బబ్బీర్ సింగ్, మీహెచ్‌ఎం రమేష్, హవల్దార్ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధుల పెంపుతో మహిళల బలోపేతం

**సీఎస్‌పురం, జనవరి 8, ప్రభాతవార్త**



జీవనోపాధుల పెంపుతో మహిళల ఆర్థిక బలోపేతం తద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఏపీఎం ఎం.లక్ష్మీ నారాయణ అన్నారు. విజన్ మాడ్యూల్-2లో భాగంగా గురువారం భవిష్యత్తు అంచనాలు, మార్పులు, సూచికలు, పేదరిక నిర్మూలన, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులు, జీవనోపాధులు మొదలైన వాటిపై వివరించి వీటి సాధన కోసం ప్రణాళికల రూపకల్పనపై వివరించారు. అదే విధంగా వీటిపై చార్ట్స్ రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బందారు సుబ్బమ్మ, సీసీలు ఇర్రి మస్తాన్‌రెడ్డి, కాశయ్య, ఎంవీ నారాయణమ్మ, అకౌంటెంట్ సువార్తమ్మ, స్త్రీ నిధి మేనేజర్ సంపత్ కుమార్, మండలంలోని ఈసీ మెంబర్స్, వీఏఓలు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులకు హాజరైన ఇంద్రభూపాల్‌రెడ్డి

**వెలిగండ్ల, జనవరి 8, ప్రభాతవార్త**



మంగళగిరిలోని తెలుగుదేశం జాతీయ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు గురువారం వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు ముఖ్య నాయకులకు కలిసి సంస్థాగతంగా పార్టీని బలపరిచేందుకు పలు అంశాలపై విన్నవించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**కొమరోలు ,జనవరి 8, ప్రభాతవార్త**



గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొమరోలు ఎస్ఐ జె.నాగరాజు అన్నారు.మండలంలోని గోహారపల్లె గ్రామంలో ఆయన సిబ్బందితో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పండుగలను శాంతియుత వాతావరణంలో ఆహ్లాదకరంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.

## ఉగ్ర యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు

**పామూరు, జనవరి 8, ప్రభాతవార్త**



పామూరు పట్టణంలో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా ఉగ్ర యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు బొల్లి నరసింహారావు, పామూరు సీఐ మాకినేని శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో బొల్లా నరసింహారావు మాట్లాడుతూ నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ సందర్భంగా ఉగ్ర యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ప్రతి ఒక్కరూ గెలుపు సమానంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, సీఐ మాకినేని శ్రీనివాసులు, టౌన్ ఉపాధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, మోబిన మౌలాలి, కోడిగుంపల నాయబ్ రసూల్, షేక్ షకీబ్, షేక్ పులి నాయబా, షేక్ సంధాని, యలమందల రహిముల్లా, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## బైక్‌పై నుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

**కురిచేడు, జనవరి 8, ప్రభాతవార్త**



ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి.ఈ సంఘటన కురిచేడు అయయప్పస్వామి దేవాలయం ఎదుట గురువారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల మేరకు కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం గ్రామానికి చెందిన ఒంటేరు వలరాజు అనే వ్యక్తి తన కుమారుడిని దర్శి నుంచి బైక్‌పై తీసుకెళ్తాన్నాడు. ఈ క్రమంలో ఈ వాహనం అదుపు తప్పి పడి గాయాలు అయ్యాయి. ఆలయంలో బస చేస్తున్న అయ్యప్ప మాలదీక్షాదారులు 108 వాహనానికి సమాచారం ఇచ్చి క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలించారు. బాలుడికి గాయాలేమి కాలేదు. అయితే తన తండ్రి తీవ్ర గాయాలు పాలవడం చూసిన చిన్నారి లబోదిబోమని ఎడవడం చూపరులను కలచివేసింది.

